# వి రా జి

శ్రీమతి పచ్చిగోళ్ళ సుధ

(గతసంచిక తరువాయి)



(రచయిత్రి)

'మీరు స్టేషన్‌కి వచ్చి నిజం చెప్పాలి' దృఢంగా అంది.

'నన్ను వదిలేయిమ్మా. ఇలాంటివాటిల్లో నన్ను ఇరికించ వద్దు. సాక్ష్యాలు, కోర్టులూ అంటూ నా జీవితం అంతా కోర్టు చుట్టూ తిరగడానికే సరిపోతుంది' ప్రతిమాలాడు.

'ఇదే మీ కూతురయితే ఇలాగే తప్పించుకుంటారా? మనమంతా ఇలా చూస్తూఊర్కోబట్టే ఆడదానికి అన్యాయల జరుగుతూనే వుంది. అత్తస్థానంలో అడది' మానవత్వం మర్చిపోతోంది, సాటి ఆడదాని ప్రాణం తీస్తూ రాక్షసిగా మారిపోతోంది చట్టం అలాంటివార్ని కఠినంగా శిక్షించాలి. ఆమెకోడలికి ఎటువంటి శిక్ష విధించిందో అలాంటి శిక్ష ఆమెకూడా అనుభవించేలాచేయాలి. చట్టంనుండి ఆమె తప్పించుకున్నా నానుండి తప్పించుకలేదు. అంటూ వెళ్ళిపోయింది విరాజి.

విరాజి ప్రతిమజ్ఞాపకాల నుండి బయటపడలేకపోయింది. దీపక్, సాగర్, జానకీ ఎంతగా మరిపించాలని చూసినా విరాజిలో పగచల్లారలేదు, కాలేజికి వెళ్ళడం మానేసింది. తిండి తినడం మానేసింది. ఒకే ఆలోచన, ఆ అత్తకు తను ఎలా శిక్షించాలి? రాత్రిపగలు ఇదేప్రశ్న ఆమెను వేదిస్తుంటే ఒకరోజు ఒక నిర్ణయానికి వచ్చింది.

స్నేహితురాలి పెళ్ళికి వెళుతున్నట్టు తల్లితో చెప్పప్రతిమ అత్తగారింటికి వచ్చింది. విరాజిని చూస్తూనే ముఖం చిట్లించుకున్న ప్రతిమఅత్త భువనేశ్వరి అంతలోనే సర్దుకునీ లోపలికి రమ్మనమని ఆహ్వానించింది, భువనేశ్వరిని చూస్తుంటే విరాజిలో పగ ప్రజ్వరిల్లింది. ఉద్రేకాన్ని అతి కష్టంమీద ఆపుకుని వినయంగా మాట్లాడింది.

'మీ అబ్బాయి మీవారు ఇంట్లోలేరా?' చుట్టూచూస్తు అడిగింది విరాజి.

'ఎక్కడో ఏదోసంబంధం వుందంటేనూ తండ్రీ కొడుకూ చూసిరావడానికి వెళ్ళారు' అతి మామూలుగా చెప్పింది భువనేశ్వరి.

'మీ అబ్బాయికి మళ్ళిపెళ్ళా?' ఆశ్చర్యంగా అడిగింది విరాజి.

'ఏం మగాడు. వాడికేం తక్కువ. అయినా చచ్చిన దానికోసం వాడెంతకాలం మోడులావుంటాడు?' సాగదీసింది.

'కట్నం ఏమాత్రం ఇస్తారట?'

'ఒకేకూతురు అందులోనూ ముందునుంచే మాసంబంధం అంటే మోజుపడుతున్నారు. అందుకే రెండో పెళ్ళని కూడా ఆలోచించకుండా వాళ్ళమ్మాయిని మా ఇంటి కోడల్ని చేయాలనుకుంటున్నారు.'

కంగారుగా చూసింది భువనేశ్వరి.

'అదేనండి కట్నంలేకపోతే బ్రతకలేం అంటున్నాను. చాలా ఆకలిగావుంది కొంచెం కాఫీ ఇస్తారా? అడిగించి.

'అలాగే' అంటూ వంటింట్లోకి వెళ్ళింది భువనేశ్వరి. ఆమెవెనుకే విరాజి నడిచింది. విరాజిలో మొండిధైర్యం వచ్చింది. పగ మనిషిని పశువుని చేస్తుంది. చుట్టూచూసింది కిరసనాయిల డబ్బాకనిపించింది సంతోషంగా ఆడబ్బా అందుకుని ఒక్కసారిగా భువనేశ్వరి మీద ఒంచింది. భువనేశ్వరి భయంగా గట్టిగా అరిచింది వణికిపోతూ.

'అరవకు అంటించేస్తా ప్రతిమను ఇలాగేకదా చంపావ్ ఆబాధ ఎలావుంటుందో నీకు తెలియచేస్తున్నానంతే. అగ్గిపెట్టినాచేతిలోనేవుంది అరిస్తే అంటించేస్తా! బెదిరించింది.

'భువనేశ్వరీ! నీలాంటివారు బ్రతక్కూడదు. బ్రతికుంటే మరోప్రతిమ చస్తుంది' ఆవేశంగావుంటున్న విరాజిని చూస్తూ భువనేశ్వరి ప్రాధేయపడింది. నాకు బుద్ధొచ్చింది నన్నుచంపకు. నన్నుచంపకు'

'సరే నిన్నుచంపను. మరినేను చెప్పినట్లు చేయాలి సరేనా'

'ఆలాగే' కంగారుగా అంది కిరసనాయిల్‌తో తడిసిన శరీరంతో.

'అయితే నేను బయటకు వెళ్ళిపోగానే నువ్వులోపలి గడియ పెట్టుకోవాలి. నేను వెళ్ళాకగాని తియ్యకూడదు' అంది.

భువనేశ్వరికి ప్రాణంమీద ఆశకలిగింది విరాజి చెప్పినట్టే తలుపు గడియవేసుకుంది.

'భువనేశ్వరీ! ఇలాకిటికీదగ్గర్కిరా నేను చెప్పేమాటలు విను బయటనుండిగట్టిగా అరిచింది విరాజి.

బిక్కుబిక్కుమంటూ కిటికీ దగ్గరకు వచ్చింది భువనేశ్వరి. అంతే చేతిలోని అగ్గిపుల్ల అంటించి ఆమెమీదకి కిటికిలోంచి విసిరింది. గప్పునపెద్దమంటతో నిలువెల్లా కాలిపోతూ భీకరంగా అరుస్తున్న ఆమెనుచూస్తూ తనివి తీరా పిచ్చిదానిగా నవ్వుకుంది విరాజి. ఆతర్వాత తను చెయ్యవలసింది గుర్తొచ్చి బయటకు పరుగెత్తింది.

'ఏమండోయ్ భువనేశ్వరిగారు కాలిపోతున్నారు. రక్షించండి, రక్షించండి!' అలా అరుస్తూనేవుంది. ఇరుగు పొరుగు వారంతా గుమిగూడారు.

అప్పటికే అంతాజరిగిపోయింది. భువనేశ్వరి ప్రాణం


'కథాంజలి జన్మదిన సంచికకు మా హృదయ పూర్వకమైన శుభాకాంక్షలు !

Estd. 1957 Phone : 2373



ఎల్లప్పుడూ...

మా ప్రసిద్ధిచెందిన

O జంకాళాలు O బెడ్‌షీట్లనే

ఉపయోగించండి.

ఆంధ్రప్రదేశంలో మా ప్రతినిధిగా చేయుటకు సమర్థులైనవారి నుండి

దరకాస్తు కోరబడుచున్నాము.

: తయారించువారు :

**Rainbow Industrals**

P. B. No. 261 : : BHAVANI - 638 302.

R.K.S. KNITTINGS TIRUPUR

Trade Mark
Regd. No. 342215

With Best Compliments From :

మా ప్రత్యేక తయారింపులు :—

* 100% ఫైన్
* జనత ఫైన్
* రాకెట్ ఇంటర్‌లాక్
* 100% రిబ్ బ్రీఫ్స్
* పాయల్ ఫైన్
* ట్రాంక్స్
* మమతా ఫైన్

IS : 4964-80

Phone : 22016

R. K. S. Knittings
43, Cauvery St., Odakkadu, TIRUPUR-638 602.

గాలిలో కలిసిపోయింది అందరూ విరాజిని ఏమయిందంటూ అడిగారు.

విరాజి చెప్పడం మొదలు పెట్టింది 'నేను నాఫ్రెండ్ భర్తతో మాట్లాడదామని వచ్చాను. నేను వచ్చేసరికి ఆవిడ ఏడుస్తూవుంది. ఎందుకంటే ఏంచెప్పలేదు. మాటమాటకి 'నేను పాపంచేసాను నేను పాపం చేసాను నన్ను ఆదేవుడు కూడా క్షమించడు నాకోడలికి అన్యాయంచేసాను. అంటూ కలవరించింది. అంతలోనే వంటింట్లోకి వెళ్ళి తలుపులు వేసుకుని ఈపని చేసింది. నేనెంత ప్రాధేయపడ్డా తలుపులు తోయలేదు నాకుభయంవేసి మిమ్మల్ని పిలిచాను' అంది.

జనంలో కోలాకలం బయలుదేరింది పెళ్ళిచూపులకని వెళ్ళిన తండ్రికొడుకులు ఆరోజురారని తెలిసి ఇరుగుపొరుగు వారందరూ ఒకనిర్ణయానికివచ్చి కార్యక్రమాలు ముగించారు. విరాజి తిరిగి ప్రయాణమయ్యింది.

ఇప్పుడు 'విరాజిమనసు ఆనందంతో తేలిపోతోంది. మనసు హాయిగా నవ్వుకుంటోంది. ఆమెకు ఇప్పుడు ఏబాధ లేనట్లుఅనిపించింది.

O O O

కాలవాహినిలో మరికొన్నిరోజులు కొట్టుకుపోయాయి. విరాజి సాగర్‌ల మధ్య ప్రేమమరింత ఉధృతమయ్యింది.

ఒకరోజు గుడికివెళ్ళివస్తుండగా 'జానకీ' అన్నపిలుపు విని ఆగిపోయింది అతనివైపు చూసిన అమె ఒక్కక్షణం చలనంలేనట్లు బిగుసుకుపోయింది.

'ఏమిటి జానకీ పాతప్రియుడ్ని మర్చిపోయావన్న మాట నువ్వు మర్చిపోయినా నేను మర్చిపోలేదు. ఇంతకీ నువ్వీఊళ్ళో ఎప్పుడు సెట్లయ్యావు. ఆముసలోడు చచ్చాడు. ఆవిషయంకూడా నీకు తెలియదా? ఇంతకీ ఇప్పుడు ఎవడి పంచనచేరావేమిటి? అడుగుతున్నాడు.

జానకిలో చలనం కలిగింది. 'ఇక్కడకెందుకొచ్చావ్. నీనీడ కూడా భరించలేను. హాయిగాసాగిపోయే నాజీవితంలో మళ్ళీ ఆడుగుపెట్టకు తుఫానులేవదీయకు'.

'అబ్బెబ్బె ఎంతమాట! ఇప్పుడునేను చాలా మంచివాడ్ని అయిపోయాను, నాకుమారరత్నం ఈపట్నంలో చదువు కుంటున్నాడు. అడ్నిసూసిపోదామని వచ్చాను. ఈపెద్ద పట్నంలో ఆడిదూము పట్టుకోడం సానాకట్టంగా వుంది. అంద్దాక మీ ఇంట్లో సోటియ్యి అంతే!' తేలిగ్గాఅన్నాడు.

'వీల్లేదు అసలు నువ్వు నాగుమ్మం ఎక్కినా భరించలేను'

'నేనెవడో తెలిసేమాట్లాడు తున్నావా? గుట్టుగా సాగి పోయే నీజీవితంలోని పాతరంకు బయపెట్టి నీపరువు బజారు కీడుస్తా? ఏమనుకున్నావ్?' బెదిరించాడు.

జానకి కంగారు పడింది. అతన్ను తనఇంటికి రావడానికి ఒప్పుకుంది. విరాజి పార్టీకి వెళ్ళింది సమయానికి ఇంట్లోలేదు సంతోషపడింది. అతల్లి నిద్రపోకుండా విరాజిరాకకోసం చూస్తోంది జానకి. ఇతనెవరని అడిగితే తనేం సమాదాసం

చెప్తుంది?' ఆలోచించుకోసాగింది. రాత్రి తొమ్మిదయింది విరాజి వచ్చింది వస్తూనే అతన్ని చూసి అడిగింది దూరపు బంధువంటూ సర్దిచెప్పింది.

అలసిపోయిన విరాజి భోజనం చెయ్యకుండా మంచం మీదవాలింది. విరాజిని చూసిన అతని మనసు ఉవ్విళ్లూరింది 'అబ్బ దబ్బపండులాంటిపిల్ల ఎవడి పుణ్యంవంటి? ఆశగా చూస్తూ అడిగాడు.

'ఒరేయ్ చలపతిరావ్. మాటలు తిన్నగారానీయ్. నీ కుక్కబుద్ధిపోలేదు. నాచిన్నారి నీకామానికి చిహ్నం. నువ్వుచేసిన గాయానికి మచ్చగా మిగిలింది. దాన్నిచూసుకునే ఈజీవితాన్ని నెట్టుకొస్తున్నా. అది నీకుకూతురు. మర్యాదగా దానిజోలికివెళ్ళకు పుట్టగతులుండవు.

'అయ్యోజానకీ! పాతకాలం జానకిలా మాట్లాడుతున్నావ్. నాకువరసలూ, బంధుత్వాలూ అడ్డురావు. నేను కోరుకునేది దొరగా ముగ్గనపండును అది ఏచెట్టుకు ఎక్కడ కాసిందని ఆలోచించను, అడ్డులే దాన్ని ఒకపట్టుపడతా లేకపోతే దాని వయసు అన్యాయంగా అడవికాసిన వెన్నెలై పోతుంది! అంటూ జానకి గెంటేసి పశువులా విరాజి మీద ఉరికాడు, విరాజికెవ్వుమంది అతని కౌగలిలో విరాజి గువ్వలా నలిగి పోతోంది. జానకి అతని మీదపడి రక్కుతోంది, అయినా అతను విడువలేదు, విరాజి ఆర్తనాదంగాలిలో కలిసిపోతోంది. జానకి వంటింట్లోకి పరుగెత్తి కత్తిపీటతో ఆదిశక్తిలా వచ్చింది.

'ఒరేయ్ - ఆగరా - చంపేస్తాను' రక్తంకక్కేకళ్ళతో అరుస్తోంది.

అయినా చలపతిరావు చలించలేదు.


కామాంధుడా-అది నీకూతురురా-నిన్ను ఏదేవుడూ క్షమించడురా. ఈమాటలుఅంటున్న తల్లివైపు వింతగా

'కథాంజలి' జన్మదిన సంచికకు మా హృదయపూర్వకమైన శుభాకాంక్షలు!!




సదరన్ ఇంజనీయరింగ్ ఇండస్ట్రియల్స్
1090, అవినాసిరోడ్డు, కోయంబత్తూరు - 641 037
ఫోన్: 32165, 22165
SP/SEI/7

వ్యాపార వివరములకు వ్రాయ కోరుచున్నాము




చూసింది విరాజి, జరుగుతున్నది అర్థంకాలేదు. అతను తన తండ్రన్న నిజంమాత్రం తెలుసుకుంది.

జానకి కత్తిపీట ఎత్తింది చలపతిరావు ఆమెతో కలబడ్డాడు. ఆపెనుగులాటలో కత్తి జానకి పొట్టలోకి దిగిపోయింది. కెవ్వున కేక గాలిలోకి కలిసిపోయింది. జానకి నేలకూలి గిలగిలా కొట్టుకుంటోంది, విరాజి తల్లిమీద పడి ఏడుస్తోంది జానకి విరాజికి ఏదో చెప్పాలని తాపత్రయపడుతోంది ఒక్క అక్షరం పెదవినుంచి బయటకురాలేదు. ఆమె గుండెకొట్టుకోవడం మానేసింది, తల్లిని నిర్జీవంగా చూసిన విరాజిలో పగ నేలమీదున్న కత్తిపీటను తీసుకుని చలపతిరావు వైపు తిరిగింది పారిపోబోతున్న అతన్ని కాళిలా పరుగున సమీపించి మీద ఒక్కవేటువేసింది కత్తిపీటతో అంతే చెయ్యితెగి నేల మీద పడింది రక్తమయం చలపతిరావు ప్రాణభీతితో గిలగిల్లాడాడు. మరో ఏటు మెడమీద వేసి మెడతెగి నేలకూలి కొంతసేపు కొట్టుకొని ఆగిపోయింది.

చలపతిరావు రక్తం విరాజి శరీరాన్ని అభిషేకించింది, ఆనందంతో శివతాండంచేసింది.

అరక్తఆపాతంచూడాలన్నట్లు సూర్యుడు తొంగిచూస్తున్నాడు, అప్పటికే ఆవిషయమంతా చాలావరకూ తెలిసిపోయింది. విరాజి ఇంటినిండా కిటకిట్లాడేజనం అందరిలో సంచలనం. ఎవరికితోచినట్లు వాళ్ళు మాట్లాడుకుంటున్నారు. విరాజి మాత్రం ఒక మూల కూర్చునివుంది. చేతిలో కత్తిపీట ఇంకా అలాగేవుంది. పిచ్చిదానిలాచూస్తోంది. ఎవ్వరూ ఆమెను పలుకరించడానికి సాహంసిచలేకపోయారు, కొంతమంది పోలీస్టేషన్‌కి పరుగెత్తారు.

మీ కొరకు....

మేము

తయారిస్తున్న

SNA

శ్రీ నిత్యా బనియన్లు

* బనియన్లు
* జెట్టీలు
* ఫేన్సి కలర్ రకాలు

..............: తయారించువారు :..............

**SRI NITHYA HOSIERIES**
11-C, Ramaiah Colony,
TIRUPUR - 638 602.

Stockists :

**G. K. Banians**
Vastralatha, Vijayawada-520 001.

అంతలో అక్కడికివచ్చిన సాగర్ ఆ దృశ్యం చూసి బిగుసుకుపోయాడు. కొంతసేపటికి తేరుకుని పరిశీలించే సరికి మరో నిజం బయట పడింది. తన తండ్రి, అవును తన తండ్రి ఇక్కడ కెందుకొచ్చాడు? ఇంతదారుణం ఎందుకు జరిగింది? ఇక ఆలోచించ లేకపోయాడు. విరాజి దగ్గరకు వెళ్ళి ఆమెను కుదిపిలేపాడు ఈలోకింతోకి వచ్చినట్టు సాగర్‌నిచూసి అమాంతం కౌగిలించుకుని చిన్న పిల్లలా వెక్కివెక్కి ఏడ్చింది. కొంతసేపటికి కొంతబరువుతీరింది.

'విరాజి! ఈ ఘోరం ఎలాజరిగిపోయింది. నా తండ్రిని ఇంతదారుణంగా చంపిందెవరు?' ఆవేశంగా అన్నాడు.

'ఏమిటీ అరాక్షసుడు నీకు తండ్రా?' ఆశ్చర్యంగా అడిగింది '

'నాకుజన్మ నిచ్చిన తండ్రి నన్నింతవాడ్నిచేసినతండ్రి'

'సాగర్! నాతల్లికి అన్యాయంచేసిందే ఈరాస్కెల్లే రాత్రి నాకు అన్యాయం తలపెట్టినవాడు కూడా ఈ రాస్కెల్లే. తనవల్ల అమ్మ గర్భవతి అయింది. వాడి కామానికి ఫలితంగా నేను పుట్టాను. ఓ తండ్రి కూతుర్ని అనుభవించాలని చూసాడు. ఇంత నీచమయిన వాడా నీతండ్రి?

'విరాజి! విధిచాలా విచిత్రమయింది. నీ తండ్రి నా తండ్రి ఒక్కడే, అంటే...అంటే మనకు ప్రేమించుకునే అర్హతలేదు. హిందూశాస్త్రప్రకారం మనం అన్నాచెల్లెళ్ళం. మనజీవితం ఈ సమాజ తీర్పుమీద ఆధారపడి వుంది. ఇలాంటి సమస్య ఎవరూ ఎదుర్కొని వుండరు. తప్పుమనది కాదు. మనమనస్సుల్లో ప్రేమ మొలకెత్తించిన ఆదేవుడిది. ఏది పవిత్రబంధమో ఏది అపవిత్రమొ తెలుసుకోలేనివాడ్ని ఎక్కడోదూరంగా వున్న మనల్ని ఇలాకలిసి బంధాలపేరు చెప్పి విడదీసిన చేదునిజాలివి. అంటూండగానే పోలీసులు వచ్చారు.

విరాజి చేతులకు సంకెళ్ళువేసారు. విరాజి సాగర్ కళ్ళలోకి చూసింది. ఆచూపులో భావంలేదు. నువ్వునాకేమవుతావు? ప్రశ్న ఒకటే మిగిలింది ఆకళ్ళ కన్నీళ్ళ వెనుక,

సాగర్ వెనుక తలదించుకుని అత్తవారింట అడుగు పెట్టాల్సిన విరాజి పోలీసుల వెనుక తలదించుకుని ఈ సమాజం నిర్ణయించిన ఖైదులోకి అడుగు పెట్టింది.

ముగింపు మీకేవదిలేస్తున్నా మనసమాజం ఎలా హర్షిస్తుందనుకుంటే విరాజి జీవితాన్ని అలామలచండి. *

'కథాంజలి' జన్మదిన సంచికకు మా శుభాకాంక్షలు!

కావలెను

మా ఫాక్టరీలో తయారైన జంకాళాలు మరియు బెడ్‌షీట్లు సిల్కు జంకాళాలు, నూలు జంకాళాలు, హాలు జంకాళాలు, డైనింగ్‌హాలు జంకాళాలు ప్రసిద్ధి చెందినవి. వాటిని ప్రతివారూ మెచ్చుకుంటున్నారు. వీటికి ప్రతినిధిగా నున్నవారు మంచి లాభము పొందుచున్నారు.

L. I. C. ఏజంటు, రిటైరయిన గవర్నమెంటు పనివారి నుంచి, వారు మంచి లాభం పొందుటకు ధరఖాస్తులు కోరబడుచున్నాము.

1958 లో స్థాపించి రజతోత్సవం జరుపుకొన్న సంస్థ.

—: తయారించువారు :...

Phone: 2069

**J. P. M. Textiles**

Post Box No. 60. BHAVANI - 638 301